ఎన్నికల నియమావళిపై అవగాహన ఉండాలి

సాధారణ పరిశీలకులు దర్జీత్ సింగ్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగించుకోవాలని సాధారణ పరిశీలకులు దర్జీత్ సింగ్ మంగత్ చెప్పారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో ఎం.పి.లుగా బరిలో వున్న అభ్యర్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలను అనుసరించి స్వేచ్ఛాయుత వాతావరణంలో పోటీచేసే ప్రతి అభ్యర్థి ప్రచారం నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఎవరిపైనా దుష్ప్రచారం చేయకూడదని, ప్రార్థనా స్థలాలు, మతపర ప్రదేశాలు ప్రచారానికి నిషిద్ధమన్నారు. ప్రచార వాహనాలు, సామగ్రి మొదలైన వాటికి ముందుగా అనుమతి తీసుకోవలసి వుంటుం దన్నారు. కలెక్టరు కార్యాలయంలో వున్న ఎన్ని కలకు సంబంధించిన వివిధ విభాగాలలో ఆయా అనుమతులు ఇస్తారని చెప్పారు. నిబంధనలను పాటించని వారిపై చర్యలు తప్పవన్నారు. వ్యయ పరిశీలకులు గోపాలస్వామి మాట్లాడుతూ అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతా ప్రారంభించాలన్నారు. సదరు ఖాతా ద్వారా తమ ప్రచార వ్యయ లావాదేవీలు నడపవలసి వుంటుందన్నారు. ఖర్చుకు సంబంధించి మూడు పర్యాయాలు తనిఖీలు జరుగుతాయన్నారు. నిర్దేశించిన సమయంలో అక్కౌంట్స్ అధికారికి వివరించా లన్నారు. రూ.10 వేల వరకు నగదు చెల్లింపులు చేయాలని, అంతకు మించితే బ్యాంకు చెక్, అక్కౌంట్ పే ద్వారా జరపాలన్నారు. ప్రచార సామ గ్రికి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి ప్రారంభోపన్యాసం చేస్తూ ఎన్నికల్లో అభ్యర్థు లందరూ సమానమేనని, అందరికీ సమాన హక్కులు, బాధ్యతలు వుంటాయని చెప్పారు. ఈ సమావేశంలో పోలీసు పరిశీలకులు డాక్టర్ రాకేష్ కుమార్, అనకాపల్లి పార్లమెంటుకు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న జగతా శ్రీనివాస్

విశాలాంధ్ర - చోడవరం: భారత కమ్యూనిస్ట్ పార్టీ మద్దతుతో భారత్ కూటమి చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి జగతా శ్రీనివాస్ ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్, మెయిన్ రోడ్, బజారు వీధి, కోటవీధి తదితర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం నుంచే ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సి.పి.ఐ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పల రాజు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల జీవన స్వేచ్ఛకు భంగం కలిగించే భూ హక్కుల చట్టం (లాండ్ టిట్లింగ్ యాక్టు) చేసిన బూర్జువా రాజకీయ పార్టీలు బి.జె.పి., వై.సి.పి.లను ఓటు హక్కు అనే వజ్రాయుధంతో తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కుల, మతాల ముసుగులో ప్రజల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలకు స్వస్తి పలకాలన్నారు. ప్రజల ఆస్తులను "గోవిందా" అనిపించే వారికి ఓటేస్తే భవిష్యత్తులో ప్రజలకు "గోవిందా" అనే మాట తప్ప ఏమీ మిగలదన్నారు. ఇవి ప్రజల భవిష్యత్తును నిర్ణయించే గొప్ప ఎన్నికలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు, బానిస సంకెళ్ళ నుండి అఖండ భారతావని ని కాపాడిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, భారత కమ్యూనిస్ట్ పార్టీ మద్దతు ఇచ్చి, బలపరచిన చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి జగతా శ్రీనివాస్‌కు ఓటేసి, ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించాల్సినదిగా ప్రజలను వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సి.పి.ఐ. అను బంధ ప్రజా మహిళా సంఘాలు పాల్గొన్నాయి.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇళ్లు దగ్ధం

విశాలాంధ్ర - కే.కోటపాడు: మండలంలోని గొందుపాలెంలో విద్యుత్ సర్క్యూట్‌తో 2 పూరిగుడిసెలు (ఇల్లు) దగ్ధం అయ్యాయి. తుపాకుల పార్వతి, తుపాకుల నందిని ఇళ్లలోని వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి. సుమారు రెండు ఇళ్లలోనూ 2 లక్షల విలువైన ఆస్తినష్టం వాటిల్లింది. కొంతమొత్తం నగదు దగ్ధమైంది. ఘటనా స్థలికి చేరుకున్న సబ్బవరం అగ్నిమాపక శకట సిబ్బంది మంటలను అదుపు చేశారు. నిత్యావసర వస్తువులు, చిన్నారుల పుస్తకాలు, సర్వం పూర్తిగా దగ్ధం అయినట్లు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి (ఎంపీ అభ్యర్థి) డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చేరుకొని బాధితులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. జరిగిన నష్టాన్ని పరిశీలించి నష్టపరిహారం అందించి ఆదుకునే దిశగా బాధితుల తరఫున అధికారులను కోరారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ వంటాకు శ్రీను, ఉమా శంకర్, బండారు అప్పలపాత్రుడు, వాలకాల ముత్యపాత్రుడు ఉన్నారు.

అనురాధ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - చీడికాడ: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు దక్కిందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లి అనురాధ అన్నారు. మండలంలోని జైతవరం, సింగవరం, అప్పలరాజుపురం, ఖండివరం, వీరభద్రపేట తదితర గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధి కూలీలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధనమున్న నాయకుడిని ఢీకొనాలంటే జనబలం ఉన్న నాయకున్ని గెలిపించుకోవాలన్నారు. తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా అనురాధను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు గొల్లవిల్లి రాజబాబు, ఎంపీపీ కూరచా జయమ్మ, నారాయణమూర్తి, జెడ్పీటీసీ లాలం శారదవరలక్ష్మి, జానకిరామ్, దర్శిశెట్టి కొండబాబు, ఈర్ల చైతన్య, సర్పంచ్ బండారు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు పవన్ కళ్యాణ్ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - మునగపాక: మునగపాక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన, టీడీపీ, బీజేపీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం మాట్లా డుతూ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అచ్యుతాపురం జంక్షన్‌లో వారాహి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమర శెట్టి శ్రీనివాసరావు, జనసేన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.వి.సత్యనారా యణ, పాలవిని సత్యనారాయణ, సూరిశెట్టి రాము, ఆడారి కన్నబాబు, ఆడారి జానకి, మాలతి, సరోజినీ, మూర్తి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం: అచ్యుతాపురంలో బుధవారం మధ్యాహ్నం 3 గం.లకు ఏర్పాటుచేసిన సభలో పాల్గొననున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి బహిరంగ సభను విజయవంతం చేయాలని యలమంచిలి నియోజకవర్గ జనసేన కూటమి అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు, టిడిపి నాయకులు రాజాన రమేష్ కుమార్, జనసేన నాయకులు బైలపూడి శ్రీరామదాసు పాల్గొన్నారు.

కూటమికి మద్దతుగా సినీ నటి కుష్బూ ప్రచారం

విశాలాంధ్ర - కశింకోట: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి మద్దతుగా కశింకోట గ్రామంలో సినీ నటి, భారతీయ మహిళ కమిషన్ సభ్యురాలు కుష్బూ మంగళవారం ప్రచారం చేపట్టారు. ఆఫీసర్ కాలనీ, కశింకోట పంచాయతీ మెయిన్ రోడ్ నుండి కస్పావీధి, గాడి వీధి, దొరపరెడ్డి వీధి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌ను, అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణను గెలిపించాలని అభ్యర్థించారు. సీఎం రమేష్ రాజ్యసభ సభ్యుడుగా రాజకీయ అనుభవం ఉన్నవారు అని ఆయనను గెలిపిస్తే క్యాబినెట్ మంత్రి హెూదాలో అనకాపల్లి అభివృద్ధి చేస్తారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మద్యం అధిక రేట్లు పెంచి మందుబాబులను తన చుట్టూ తిప్పుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు దోరపురెడ్డి పరమేశ్వరరావు, వేగి గోపికృష్ణ, సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, పెంటకోట రాము, కాంద్రేగుల సతీష్, బుదిరెడ్డి మోహన్, తాకాశి కృష్ణ, కొండ మాస్టర్, మాజీ ఎంపీపీ పెంటకోట లక్ష్మి, వేగి రామకోటి, వెంకటరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రేసులో 6గురు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం శాసనసభ స్థానానికి ఎన్నికల బరిలో ఆరుగురు అభ్యర్థులు పోటీలో నిలిచినట్లు రిటర్నింగ్ అధికారి, అనకాపల్లి ఆర్డీఓ ఏ.జి.చిన్నికృష్ణ మీడియాకు తెలిపారు. ఎన్నికల రేసులో వున్న వారిలో కరణం ధర్మ శ్రీ - వైసీపీ, జగతా శ్రీనివాసరావు కాంగ్రెస్, వేగి మహాలక్ష్మి నాయుడు బహుజన్ సమాజ్ పార్టీ, కలిదిండి సూర్య నాగ సన్యాసి రాజు టీడీపీ, సవరాల గణేష్ సి.పి.ఐ లిబరేషన్ పార్టీ, పేరిచర్ల వివేక్ రాజు ఇండిపెండెంట్‌గా పోటీలో ఉన్నారన్నారు.

మత్స్యకారులకు అండగా వైసీపీ ప్రభుత్వం

ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మత్స్యకారులకు అండగా వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నారని వైసీపీ అభ్యర్థి కంబాల జోగులు అన్నారు. మండలంలోని వెంకటనగరం, శివారు రాజానగరం గ్రామాల్లో వైసీపీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కంబాల జోగులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. ఇతర రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌ని ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పెత్తందారులకు పక్షాన కూటమి, పేదలకు పక్షాన వైసిపి నిలుచున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామాల్లో చేసిన అభివృద్ధి గ్రామ స్వరూపాలను మార్చిందని తెలిపారు. గత ప్రభుత్వం రూ.1500 కోట్లు పుష్కరాలకు, రూ.400 కోట్లు అమరావతికి ఖర్చు పెట్టి అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్, వైసీపీ మండల అధ్యక్షులు చిక్కాల రామారావు మాట్లాడుతూ మత్స్యకారులకు భరోసా ఇచ్చింది వైసిపి ప్రభుత్వం అన్నారు. ఎటువంటి అభివృద్ధికి నోచుకోని గ్రామాలన్నీ వైసీపీ ప్రభుత్వం హయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడుకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, ఎంపీటీసీ కొంతం నరేష్ (దివాణం), సర్పంచులు కోడా కోటేశ్వరరావు, మేడిశెట్టి రామ గోవిందు, సఖిలేటి రాము, యజ్జల సత్య నారాయణ, గోసల రమణ, మోసా అప్పలరాజు, గోసల దేవుడు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

అయ్యన్న తరఫున ఎన్ఆర్ఐల ప్రచారం

విశాలాంధ్ర - నర్సీపట్నం: అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం కూటమి అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌ల తరఫున ప్రచారం చేసేందుకు పలువురు ఎన్నారైలు మంగళవారం నర్సీపట్నం విచ్చేశారు. ఈ సందర్భంగా ఎన్నారైలు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవశ్యకత ఉందని ముఖ్యంగా ఈ సైకో పాలన పోవాలని సైకిల్ రావాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కావాలన్నా చంద్రబాబు నాయుడు రావాలని అన్నారు. అదేవిధంగా నర్సీపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న చింతకాయల అయ్యన్న పాత్రుడును గెలిపించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు, టీడీపీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, ఎన్ఆర్ఐలు కౌశిక్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి గెలుపే ధ్యేయం: గేదెల

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి గెలుపే ధ్యేయంగా పని చేస్తామని జనసేన ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ అన్నారు. వీరు చింతపాక, కరక, తురకలపూడి గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలను కలుసుకున్నారు. వెళ్లిన ప్రతి గ్రామంలోనూ ఉపాధి హామీ కూలీలందరూ కూటమినేతలకు మద్దతు తెలపడంతో హర్షం వ్యక్తం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో చోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కేఎస్ఎన్ఎస్ రాజు పోటీ చేస్తున్నారని ఆయన పుట్టుకతోనే ఆస్తిపరుడు అయినప్పటికీ ప్రతి ఎలక్షన్‌కు కొంతమేర ఆస్తిని అమ్ముకున్నారని, కానీ ప్రతిపక్ష నేతలు ప్రతి ఎలక్షన్‌కు కొంతమేర ఆస్తిని కూడపెట్టుకుంటున్నారని, నిస్వార్థంగా రాజకీయం చేస్తున్నటువంటి కేఎస్ఎన్ రాజును గెలిపించాలని అన్నారు. అనంతరం గొంప గ్రామంలో సుమారు 34 ఎకరాల సరుగుడు తోట కాలిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను ఓదార్చి వారికి తక్షణ సహాయం కింద ప్రతి ఎకరాకు కొంతమేర చొప్పున ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు తాతయ్య బాబు, మండల టీడీపీ అధ్యక్షులు కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు నాగరాజు నాయుడు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ సంతోష్

విశాలాంధ్ర - గొలుగొండ: అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం లింగంపేట పంచాయితీలో రామచంద్రపురం గ్రామంలో సర్పంచ్ సంతోష్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్‌ని అలాగే ఎంపీ బూడి ముత్యాల నాయుడుని ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్, ఎంపీటీసీ జి.మహాలక్ష్మి, మండల యూత్ ప్రెసిడెంట్ కవి, బూత్ కన్వీనర్ నాని, గ్రామ పార్టీ అధ్యక్షులు పి.మంగరాజు, వార్డు మెంబరు టి.గణేష్, స్కూల్ కమిటీ చైర్మన్ మల్లేశ్వరరావు, శివ, నానాజీ, నాగేశ్వరరావు, డి.అర్జున్‌రావు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: రానున్న ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ లకు ఓట్లు వేసి గెలిపించాలని టీడీపీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను కోరారు. పట్టణంలోని రాజుగారిబీదులో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బత్తిన అచ్చిరాజు, లెక్కల గోవింద నాయుడు, కశింకోట సత్తిబాబు, జూరెడ్డి ప్రసాద్, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, చిరుకూరి పేర్రాజు, గుల్ల నాగరాజు, వేముల వెంకటేశ్వరరావు, కువల కుమార్, ముంజులూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుక్కెడు నీటి కోసం గంటల తరబడి నిరీక్షణ

- అధికారుల అశ్రద్ధతో అడుగంటిన భూగర్భ జలాలు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం మేజర్ పంచాయతీలో గుక్కెడు నీటి కోసం గంటలు తరబడి వేచి వుండాలని మహిళలు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల అశ్రద్ధతో భూగర్భ జలాలు అడుగంటిపోయి, ఓవర్ హెడ్ ట్యాంక్, మోటార్లు పనిచేయకపోవడంతో ప్రభుత్వ జల జీవన్ మిషన్‌లో ఇంటింటి కొళాయిలు తుస్సుమనగా, మళ్లీ పాత రోజులు వచ్చాయని స్థానికులు వాపోతున్నారు. సాగు, జీవ నదులైన శారదా, పెద్దేరు, బోడ్డేరుల్లో తరచూ అక్రమ ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలు అడుగంటిపోయి గుక్కెడు త్రాగు నీటికి నానా ఇబ్బందులు పడాల్సి వస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకులు కోసం గంటలు, రోజులు తరబడి నిరీక్షించాల్సిందే అని ఆరోపిస్తున్నారు. పంచాయతీలో అరకొరగా సప్లై చేస్తున్న నీటితో జీవనం సాగించాల్సి వస్తోందని మహిళలు చెబుతున్నారు. వారం రోజులుగా పనిచేయలేదని, దీనిపై ముక్కు పిండి ఇంటి పన్నులు వసూళ్లు చేసే అధికారులు, పాలక వర్గం ముఖం చాటేస్తున్నారని స్థానికులు చెప్తున్నారు. తక్షణమే ప్రజల దాహార్తిని తీర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మహిళా ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

కన్నబాబురాజును గెలిపించాలి

విశాలాంధ్ర - అచ్యుతాపురం: యలమంచిలి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి యువి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు)ను అఖండ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు అన్నారు. మండలం కేంద్రమైన అచ్యుతాపురం పంచాయతీలో గ్రామ గ్రామ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కన్నబాబురాజుని గెలిపించాలని కోరారు.

సొంత గూటికి వైసీపీ కార్యకర్తలు

విశాలంధ్ర - అచ్యుతాపురం : దోసూరు పంచాయతీకి చెందిన గండి రామునాయుడు జనసేన పార్టీని వీడి సొంత గూటికి వైసిపిలో చేరారు. పని ఉందని చెప్పి తీసుకువెళ్లి ఇష్టం లేకున్న జనసేన కండువా వేశారని వైస్ సర్పంచ్ మాలిరెడ్డి అచ్చియమ్మ అన్నారు. దోసూరు పంచాయతీ గండివానిపాలెం గ్రామానికి చెందిన గ్రామ వైస్ సర్పంచ్ మాలిరెడ్డి అచ్చియమ్మ జనసేన పార్టీ వీడి గండి రామునాయుడు ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు . మంగళవారం ఆమెకు ఎమ్మెల్యే అభ్యర్థి యువి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు) పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్వం నుండి తమ కుటుంబం కాంగ్రెస్, వైసీపీ అభిమానులమని గత రెండు దపాలు నుండి వార్డ్ మెంబెర్గా తమ కుటుంబ సభ్యులు పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

తన సాహిత్యంతో చైతన్యం నింపిన కవి శ్రీశ్రీ

విశాలాంధ్ర - చోడవరం: నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను అంటూ "శ్రీ శ్రీ" అని పిలవబడే శ్రీరంగం శ్రీనివాసరావు, ఏప్రిల్ 30, 1910 - జూన్ 15, 1983 మధ్య కాలం నాటి ప్రముఖ తెలుగు యుగ కవి. తన సాహిత్యంతో సభ్య సమాజంలో చైతన్యం నింపేందుకు కృషి చేసిన యుగ కవి. 1950లో మహాప్రస్థానం కావ్యం మొదటిసారిగా ప్రచురితమైంది. మహాప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, బాటసారి, భిక్షువర్షీయసి మొదలైన కవితల సంపుటి అది.

ఆధునిక తెలుగు సాహిత్యంలో ఈ కావ్యం అత్యున్నత స్థానంలో నిలిచి శ్రీశ్రీ ని మహాకవి చేసింది. తరువాత మరోప్రస్థానం, ఖడ్గ సృష్టి అనే కవితా సంకలనాలను, చరమరాత్రి అనే కథల సంపుటిని, రేడియో నాటికలను రచించాడు. మహాప్రస్థానం వంటి గీతాలన్నీ మార్క్సిజం దృక్పథంతో రాసినవే అయినా అవి రాసేనాటికి మార్క్సిజం అనేది ఒకటుందని అతనికి తెలియదు. 1981లో లండన్ లో ప్రచురితమైన మహాప్రస్థానం శ్రీశ్రీ స్వదస్తూరితో దీనిని ముద్రించారు. దానితో పాటు శ్రీశ్రీ పాడిన ఈ కావ్య గీతాల క్యాసెట్టును కూడా వెలువరించారు. ముందుమాటలో అతను ఈ విషయం స్వయంగా రాసారు.

వైసీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని వెంకటనగరం, పాల్మాన్ పేట గ్రామాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు వైసీపీ అభ్యర్థి కంబాల జోగులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైసీపీ మండల అధ్యక్షులు చిక్కాల రామారావు సమక్షంలో వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు, కోడా చిట్టయ్య, కోడా అప్పలరాజు, గరికిన గోపి, బి. సాల్మన్, మేరుగు రాజు, మైలపల్లి ప్రసాద్, సూరాడ శ్రీను, బి.గోపి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాస్, జడ్పిటిసి లంకా సూర్యనారాయణ, ఎంపీటీసీ కొంతం నరేష్, సర్పంచులు కోడా కోటేశ్వరరావు, మేడిశెట్టి రామ గోవిందు, సఖిలేటి రాము, యజ్జల సత్యనారాయణ, గోసల రమణ, గోసల దేవుడు తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో బ్రాహ్మణ, దేవాలయాల పరిరక్షణే టి.డి.పి. కూటమి ధ్యేయం

విశాలాంధ్ర - చోడవరం: బ్రాహ్మణులు, దేవాలయాలు రక్షణే ధ్యేయంగా టీడీపీ- బీజేపీ- జనసేన కూటమి మేనిఫెస్టో సిద్ధం చేసిందని బ్రాహ్మణ కార్పొరేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ కో ఆర్డినేటర్ కొమ్మనమంచి నరసింహ మూర్తి హర్షం వ్యక్తం చేసారు. ఉమ్మడి కూటమి మంగళవారం విడుదల చేసిన మేనిఫెస్టో లో కీలక మైన దేవాలయాలు బ్రాహ్మణుల సంక్షేమం పై అయన స్పందించారు. సమాజం శ్రేయస్సు గా ఉండాలంటే హిందూ దేవాలయ వ్యవస్థ వైభవంగా ఉండాలన్నారు. అలాంటి కార్యాచరణ కు ఈ ఉమ్మడి కూటమి నడుం బిగించిందన్నారు. సర్వేజనా సుఖినో భవంతు అనే బ్రాహ్మణుడు ప్రశాంతంగా జీవనం సాగిస్తే సమాజం కూడా ఏంటో వృద్ధి చెందుతుందన్నారు. గత ప్రభుత్వాలు హిందూ దేవాలయాలను దోచుకు తిన్నాయని, హుండీ లోని ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు వేసుకుని, ఇతర మతాలవారు అవసరాలకు పంచి పెట్టాయని మండిపడ్డారు. దీనికి అడ్డుకట్ట వేసేందుకే ఈ తరహా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హిందూ దేవాలయాలు, సత్రాల ఆస్తుల పరిరక్షణకు హిందూ ఎండోమెంట్ బోర్డు ఏర్పాటు, ప్రయివేట్ దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు కనీస వేతనం ఉండేలా చట్టం, వార్షిక ఆదాయం రూ.50 వేల పైబడి ఉన్న ఆలయాల్లో అర్చకులకు కనీస వేతనం రూ.15 వేలు కు పేంపు, వార్షిక ఆదాయం రూ.50 వేల లోపు ఉన్న ఆదాయాల్లో పనిచేసే అర్చకులకు ధూప, దీప నైవేద్యం క్రింద రూ. 10 వేలు కు పెంచుతామన్నారు. తద్వారా ఆలయ వ్యవస్థ పునరుద్దరించబడు తుందన్నారు. వైదిక, ఆగమ శాస్త్ర సంబంధ విషయాల్లో ఆయా ఆలయాలకు పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి ఇస్తామన్నారు. తిరుపతి, ఒంటిమిట్ట వంటి పుణ్యక్షేత్రాల పవిత్రతకు మూల అధరకాలైన వేయి కాళ్ళ మండపం వంటి చారిత్రక కట్టడాల పునరుద్ధరణ చెపడతామన్నారు. దేవాలయాలకు పూర్తి రక్షణ కల్పిస్తానంని, గత ప్రభుత్వం హయాంలో దేవాలయాలపై జరిగిన దాడులకు బాధ్యులైన వారికి కఠిన శిక్ష పడే విధంగా ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు

చేస్తామన్నారు. దీని ద్వారా హిందూ దేవాలయాలపై దాడులు చేసేవారికి ఇకపై భయం పుడుతుందన్నారు. పురోహితులను, వంట బ్రాహ్మణులను కుల వృత్తిగా గుర్తించి, గౌరవిస్తామన్నారు. ప్రతి గ్రామం లోని బ్రాహ్మణ కుటుంబం ఆర్థిక స్వావలంబన పొందుతుందన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీని బలోపేతం చేస్తామన్నారు. బ్రాహ్మణ సమాజం ఆర్థికంగా నిలదొక్కుకుంటుందన్నారు. తిరుపతి సహా అన్ని దేవాలయాల్లో అర్చకులతో పాటు ఒక బ్రాహ్మణుణ్ణి ట్రస్టు బోర్డు సభ్యునిగా నియమిస్తామన్నారు. తద్వారా ఆలయాల్లో జరిగే కార్యక్రమాలు సంప్రదాయ బద్ధంగా ఉంటాయన్నారు. బ్రాహ్మణులూ అపరకర్మలు చేసుకోదని, ప్రతి నియోజక వర్గంలో ఒక బ్రాహ్మణ భవనం కట్టించి ఇస్తామన్నారు. ఇంతవరకూ ఇలాంటి ఆలోచన ఏ ఒక్క ప్రభుత్వమూ చేయలేదన్నారు. దీని ద్వారా వైదిక సంప్రదాయం నిరాటంకంగా సాగుతుందన్నారు. వేదవిద్యను అభ్యసించిన నిరుద్యోగులకు యువగళం పథకం క్రింద రూ. 3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. వేద పాఠశాలలు విద్యార్థులతో పూర్తిస్థాయి లో నడుస్తాయన్నారు. ఇది పూర్తిస్థాయిలో అమలు జరిగే విధంగా బ్రాహ్మణ సాధికార సమితి కృషి చేస్తుందన్నారు.

ఉపాధి హామీలో చేతి వాటం

లక్షలాది రూపాయలు ప్రభుత్వ నిధులు అడ్డగోలుగా దోచుకుంటున్న దళారులు

మొద్దు నిద్ర నటిస్తున్న అధికార యంత్రాంగం

విశాలాంధ్ర - వి.మాడుగుల: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్షేత్ర స్థాయి సిబ్బంది,

వారికి సహకరిస్తున్న అధికార యంత్రాంగం కారణంగా లక్షలాది రూపాయలు ప్రభుత్వ నిధులు పక్కదారి పడుతున్నాయని కార్మిక, కర్షక ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. మాడుగులలో ఉపాధి పనికి రాకపోయినా మస్తర్లు వేసి డబ్బులు కాజేసిన వైనం భాదితులు ఫిర్యాదు మేరకు ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. దీనిపై మాడుగుల ఎన్ ఆర్ ఈ జి ఎస్ కార్యాలయంలో ఏపిఓ ఈశ్వరరావు, ఏపిడి. శ్రీనివాసరావులు మంగళవారం ప్రాథమిక విచారణ చేపట్టారు. మాడుగుల లో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న మేటు మామిడి సత్తిబాబు జాబ్ కార్డు కలిగిన కూలీలు కొంతమంది పనికి రాకపోయినా వారు వచ్చినట్టుగా వారి ఇళ్లకు వెళ్లి మస్తర్లు వేసి, వారికి వచ్చిన కూలి డబ్బులు కాజేస్తున్నాడని ఫిర్యాదిదారులు అభియోగం. బయోమెట్రిక్ మిషన్‌తో ఉపాధి కూలీల ఇంటి వద్దనే వేలిముద్రలు తీసుకుని, కొన్ని నెలల నుండి ప్రభుత్వం ఉపాధి హామీ క్రింద చెల్లించే వేతనాలను బినామీ కూలిల నుండి మేట్ సత్తిబాబు కాజేస్తున్నాడు అని కార్మిక, కర్షక, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ క్రింద ప్రభుత్వం చెల్లించే లక్షలాది రూపాయలు బినామీ ల పేరిట మేటు సత్తిబాబు కాజేస్తున్నట్లు ఉపాధి కూలీలు కోన సూరిబాబు, కుర్రెడ్డి చెల్లయమ్మ, తూరి బిల్లి సత్యవతి, తూరిబిల్లి వెంకట్రావు తదితర ఉపాధి కూలీలు తమ ఫిర్యాదులో ఎం.పి.డి.ఓ, ఉపాధి హామీ అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. కూలీల మస్తరులు, ఉపాధి పనులు నిర్వహణ తదితర వాటిపై పూర్తి స్థాయి విచారణ చేపడితే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ప్రజా సంఘాలు చెబుతున్నాను, వాటన్నింటిని త్రోసిపుచ్చుతున్న స్థానిక ఉపాధి హామీ అధికారులు తీరు పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మేటి చేతివాటం బట్టబయలు అవుతుందని వారు పేర్కొన్నారు. దీనిపై మాడుగుల ఎంపీడీవో కాళీ ప్రసాద్‌కు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో ఈశ్వరరావుకు బాధిత ఉపాధి కూలీలు తమకు న్యాయం చేయాలని పిర్యాదు చేశారు. తక్షణమే ఉన్నతాధికారులు తగిన విచారణ చేపట్టి దోషుల నుండి లక్షలాది రూపాయలు ప్రభుత్వ నిధులు జప్తు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక, కర్షక ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

7వ వార్డు కళానగర్‌లో వైసీపీ ప్రచారం

విశాలాంధ్ర - కొమ్మది: జివియంసి జోన్ 2 మధురవాడ 7వ వార్డు కళానగర్‌లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ తరపున భీమిలి నియోజక వర్గ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్సా ఝాన్సీ లక్ష్మిల గెలుపు కోసం గడప గడపకు వెళ్లి కుంకుమ బొట్లు పెట్టి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, చేకూరి రజనీ, పోతిన అచ్చియ్యపాత్రుడు, జగుపిల్లి లక్ష్మి, గుజ్జారి యల్లయ్యమ్మ, తోట వరలక్ష్మి, నాగోతి చిన్న, పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, కుడితి రామారావు, వంకాయల మారుతి ప్రసాద్, జగుపిల్లి నరేష్, పసుపులేటి గోపి, జగుపిల్లి సాయికుమార్, పోతిన తాతబాబు, పోతిన హరి వెంకట సత్యనారాయణ, బెల్లపు పాపారావు, పి.శ్రీను, తమ్మినేని వరలక్ష్మి, పెంద్రి అప్పన్న, కె.శ్రీను, పిళ్లా సురేష్, వాండ్రాసి శివ, మామిడి వరలక్ష్మి, పి.ఎల్లాజీ, పద్మ, మంగాదేవి, పి.అప్పన్న, నాగమ్మ, సరబత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

పిలవగానే పలికే వ్యక్తి అవంతి

మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాలాంధ్ర - భీమిలి: ఆపదలో ఉన్నవారెవరైనా పిలవగానే పలికే వ్యక్తి మన అవంతి అని, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి కాబట్టి ఆయన్ను మనం కచ్చితంగా గెలిపించుకోవాలని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. మంగళవారం జీవీఎంసీ ఒకటో వార్డు చక్కెరవలసలో కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి, రామునాయుడుతో కలిసి మేయర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తగరపువలస సమీపంలో జరిగిన ప్రచార యాత్రలోనూ ఆమె పాల్గొనే మాట్లాడారు. ఎన్నికల సమయంలోనే మొహం చూపించే వ్యక్తి కన్నా నిత్యం కనిపించే భీమిలి వైసీపీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుని గెలిపించాలని, మనం పని మీద వెళ్తే గంటల కొలదీ వేచి చూసే మనిషి కన్నా మన కోసం ఎదురు చూసే వ్యక్తి అవంతి అని ఆయన్ను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీని ఎంపీగా గెలిపిద్దామన్నారు. అవంతి మాట్లాడుతూ సీఎం జగన్ చొరవతో ఈ ప్రాంతం ఇప్పటికే ఎంతో అభివృద్ధి జరిగిందని, మళ్లీ జగనన్నను సీఎం చేస్తే ఇంకా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు.

అభివృద్ధికి మద్దతు పలకండి

ఆదారి సతీమణి ఆదారి మాలతి

విశాలాంధ్ర - మర్రిపాలెం: పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధికి ఓటెయ్యాలని పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి ఆడారి మాలతి విజ్ఞప్తి చేశారు. 57వ వార్డు సుభాష్ నగర్ ప్రాంతంలో వార్డ్ కార్పొరేటర్ ముర్రు వాణి నానాజీ, అధ్యక్షులు పిన్నింటి అప్పలరాజు ఆధ్వర్యంలోఆమె ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించారు. వార్డు ప్రజలు అడుగడుగునా నీరజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో గత 19 నెలలుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. అలాగే సేవా కార్యక్రమాల్లో ముందున్న ఆడారి, నియోజకవర్గంలో అనేకమందికి ఇతోధిక సేవలందించారని వివరించారు. అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి గా ఆడారి ఆనంద్ కుమార్, ఎంపీ అభ్యర్థి గా బొత్స ఝాన్సీ లక్ష్మీ లకు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. జోరుగా సాగిన ప్రచార కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులు

5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత

విశాలాంధ్ర - కొమ్మాది: వైసిపి అరాచక పాలనకు మరికొద్ది రోజులలో ముగింపు పలకనుందని, మీరు వేసే ఓటు మీ పిల్లల భవిష్యత్తును నిర్దేశిస్తుందని భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి గతంలో నడిపించాలంటే గంటాకు ఓటు వేయాలని అలాగే విశాఖపట్నం అభివృద్ధి చెందాలంటే శ్రీభరత్‌కు ఓటు వేయాలని 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత అన్నారు. మంగళవారం 5వ వార్డు పరిధి వైయస్సార్ కాలనీలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, వార్డు అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ, జనసేన అధ్యక్షులు దేవరశివతో పాటు పార్లమెంటరీ అభ్యర్థి శ్రీ భరత్ కుటుంబ సభ్యులు అయిన డాక్టర్ శ్రీనివాసరావు, తేజ, సురేంద్ర వారితో సంయుక్తంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొల్లి హేమలత మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన జగన్ నియంతల వ్యవహరిస్తూ విధ్వంసకర పాలనకు నాంది పలకాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని మన భవిష్యత్తు పిల్లల భవిష్యత్తు కూడా మీరు వేసే ఓట్లపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. ప్రజా సంక్షేమానికి కేరాఫ్ తెలుగుదేశం పార్టీ అన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు భీమిలి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి అయినటువంటి గంటా శ్రీనివాసరావుని, విశాఖ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రాశి అప్పలరాజు, బోయి వెంకటరమణ, భీమిలి నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మిశ్రీను, మహిళా

అధ్యక్షురాలు బోయి రమాదేవి, జనసేన జిల్లా జాయింట్ సెక్రటరీ బోయి శ్రీకాంత్ రెడ్డి, టీడీపీ ఉపాధ్యక్షులు ఈగల రవికుమార్, జనసేన ఉపాధ్యక్షులు దారపు సూరిబాబు, ఇమంది శ్రీను,ఈశ్వరరావు, ధర్మారావు, సింహాచలం నాయుడు, వార్డ్ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు లంక రాజేంద్రప్రసాద్, ఓలేటి శ్రావణ్, ముకర రవికుమార్, వంక నూకరాజు, మదీనా, మాధవ, రాంబాబు, జ్ఞానేశ్వరరావు, సంతోష్, నారాయణ, శర్మ, కిరణ్, ఆశోక్, రాజేశ్, నరేష్, వెంకట సాయి, నల్లన ఆనందరావు, అప్పన్న, యువత అధ్యక్షులు కొండపురాజు, టిడిపి మహిళ నాయకులు మిత్తాన రవణమ్మ, బీసీ సెల్ అధ్యక్షులు బొడ్డేపల్లి రంగారావు, దుర్గారావు, రామ నాయుడు, గంటా రమేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏయూ తెలుగు విభాగం ఆధ్వర్యంలో శ్రీశ్రీ జయంతి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయ తెలుగు విభాగం ఆధ్వర్యంలో శ్రీశ్రీ 114 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆచార్య జర్రా అప్పారావు మాట్లాడుతూ ఆధునిక సమాజాన్ని చైతన్యపర్చిన మహా జ్వాల శ్రీశ్రీ అన్నారు.ఆయన కవిత్వం భావోద్వేగంతో కూడి మట్టి మనుషుల జీవనాన్ని దర్శింపజేయగల శక్తి ఉందన్నారు.మంత్రతంత్రాలలో సమాజం నడవదని శ్రమైకజీవన సౌందర్యంతోనే సాధ్యమౌతుందని తన కవితలో నిరూపించిన దార్శనికుడన్నారు.మహా ప్రస్థానం,మరో ప్రస్థానం వంటి కావ్యాలలో గేయాలు ఎంతో మందిని కదిలించి కవిత్వం వైపు నడిపించి చాలా మందిని కవిగా నిలబెట్టాయన్నారు.శ్రీశ్రీ కార్మికులు, కర్షకుల పక్షాన నిలబడి సమాజాభ్యుదయానికి కవిత్వాన్ని ఆయుధంగా మలుచుకున్నారన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థ,బూర్జువా సమాజాన్ని కూకటివేళ్ళతో కదిలించి వేసి శ్రామిక సమాజం వెల్లివిరియాలని పిలుపుని చ్చారన్నారు. శ్రీశ్రీ అంతర్జాతీయ కవియని,నిత్య చైతన్యశీలియని సమాజానికి కనువిప్పు కలిగించిన మహా శక్తియని కొనియాడారు. సభానంతరం బైలపూడి అమర్నాథ్,కాళ్ళ సత్య,పూర్ణ,నాగదీపిక,అంజలి ,దిలీప్ కుమార్ మొదలైన విద్యార్థులు కవితాగానం అందజేశారు.

విజేతలైన యస్ దిలీప్ కుమార్ ,యం అంజలికి బహుమతులు అందించారు.ద్వితీయ సంవత్సర స్నాతకోత్తర విద్యార్థి సిరిశెట్టి దిలీప్ కుమార్ శ్రీశ్రీ చిత్రపటాన్ని తెలుగు విభాగానికి అందజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆచార్యులు వెలమల సిమ్మన్న, డా అయ్యగారి సీతారత్నం, డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ, డా బూసి వెంకటస్వామి, డా కట్టెపోగు రత్నశేఖర్, డా పెంద్యాల లావణ్య ,డా ఆతుకూరి వెంకటేశ్వర్లు, సింహాచల ఆలయ కమిటీ సభ్యులు జి శ్రీను, పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ పొందిన ఉద్యోగుల సేవలు చిరస్మరణీయం

- జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు, ప్రభుత్వానికి ఎన్నో సేవలు అందించి పదవీ విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని ఆనందదాయకంగా గడపాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ కమీషనర్ సిఎం.సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో పదవీ విరమణ పొందిన 6 మంది ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జివిఎంసి నందు పదవీ విరమణ పొందిన 6 మంది ఉద్యోగులు చేసిన సేవలు చిరస్మరణీయమనీ, వారు చేసిన సేవలకు కుటుంబ సభ్యులు అందించిన సహకారం మరువలేనివని పేర్కొన్నారు. మీరు అందించే అమూల్యమైన సేవలకు జీవీఎంసీ చేసిన ఒక చిరు సత్కారమే గాని, ఉద్యోగుల సేవలను విలువ కట్టలేమన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, ఆనందదాయకమైన జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఆదినారాయణ, ఎ.ఎం.ఒ.హెచ్. కిరణ్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి.పద్మజ,

ఎ.వి.ఎం.ఇ.ఎస్.ఎ.కార్యవర్గ సభ్యులు అప్పలరాజు, పర్యవేక్షకులు రియాజ్, నరసింగరావు, శ్రీనివాసరావు, సన్నితో పాటు పదవీ విరమణ పొందిన ఉద్యోగులు రామ్ ప్రసాద్, అప్పలనాయుడు, అశోక్ కుమార్, సూరిబాబు, రామక్రిష్ణ, ఉమాదేవి వారి కుటుంబ సభ్యులు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

దివ్యాంగుల క్రికెట్ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్ రెడ్డి

విశాలాంధ్ర - పీఎం పాలెం: దివ్యాంగుల క్రికెట్ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్ రెడ్డి వెల్లడించారు. మొట్టమొదటి సారిగా వైజాగ్ లోని డా. వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రెండు రోజుల పాటు జరిగిన ఇంటర్ జోనల్ లెవెల్ దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టోర్నీలో విజేతగా నిలిచిన సెంట్రల్ జోన్, రన్నర్స్ గా నిలిచిన సౌత్ జోన్ టీమ్ లకు ట్రోఫీ లను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ.. కష్టపడటంతో పాటు క్రమశిక్షణ, నిబద్ధత ఉన్న వారే క్రికెట్‌లో రాణిస్తారని అన్నారు. టీమ్ వర్క్ చేస్తే విజయాన్ని సునాయాసంగా అందుకోవచ్చని సూచించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే వారికి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పి. శరత్ చంద్రారెడ్డి నాయకత్వంలో అన్ని విధాలా సహకారం అందిస్తామని పేర్కొన్నారు. వీల్ చైర్ కేటగిరీ మెంబర్ ఎస్.సుబ్బారావు రామన్ మాట్లాడుతూ.. క్రికెట్ అసోసియేషన్‌లో ప్రత్యేకంగా దివ్యాంగుల కమిటీ ఏర్పాటు దేశంలో రెండవ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. పలువురు దివ్యాంగులు ఇండియాకు ఆడారని, ప్రతిభ ఉన్న మిగతావారు కూడా ఆ స్థాయికి వెళ్లేందుకు ఏసీఏ తరపున సహకారం అందివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ విభిన్న ప్రతిభావంతుల క్రికెట్ కమిటీ చైర్మన్ యడ్లపల్లి సూర్యనారాయణ, ప్రో కబడ్డీ లీగ్ తెలుగు టైటాన్స్ సీఈవో త్రినాథ్ రెడ్డి, తెలంగాణ టైగర్స్ వెటర్నరీ ప్రీమియర్ లీగ్ వైస్ కెప్టెన్ జగదీష్ రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిట్టు, సౌత్ జోన్ డీసీసీఐ కోఆర్డినేటర్ మధుసూదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూ ఇంజనీరింగ్ కళాశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఏయు ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో విభాగాధిపతులతో ఆయన సమావేశం అయ్యారు. ముందుగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల స్వయం ప్రతిపత్తి హెూదా పునరుద్ధరణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ విభాగాధిపతులు, ఆచార్యులు, సిబ్బంది సహకారంతో ఇది సాకారం అయిందని చెప్పారు. రానున్న ఏడాది కాలంలో నిర్వహించాల్సిన పలు లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. అటానమస్ హెూదా పునరుద్ధన ఫలితంగా నూతన మార్గదర్శకాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతివిభాగం, ప్రతి ఆచార్యుడు కొన్ని లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వ్యక్తిగత, కళాశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణరావు, విభాగాధిపతులు, ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు.